# భారీ మెజారిటీతో తెదేపా అభ్యర్థి గిత్తా జయసూర్య విజయం

**: శాంతి సామరస్యాలను కాపాడడం మన బాధ్యత : మాండ్ర**



**నందికొట్కూరుటౌన్, జూన్ 4, ప్రభాతవార్త ః**
రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం జరిగిన ఎన్నికల ఫలితాల కౌంటింగ్‌లో నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన గిత్తా జయసూర్య సమీప వైసీపీ అభ్యర్థి ధార సుధీర్‌పై 9,748 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థి జయసూర్య విజయం కోసం కృషి చేసిన నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి చేసిన కృషి ఫలించింది. తన విజయం కోసం కృషి చేసిన మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర లింగారెడ్డి, గౌరు వెంకటరెడ్డిలకు నియోజకవర్గ తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్తకర్తలకు జయసూర్య ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా జయసూర్య పేర్కొన్నారు. జయసూర్య విజయం పట్ల మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ పది వేల పైనే మెజారిటీతో జయసూర్యను గెలిపించడం అభినందనీయ మన్నారు. జయసూర్య గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శాంతి సామరస్యాలను కాపాడడం మన బాధ్యత అని, జయసూర్య విజయం పట్ల సంబరాలు చేసుకోవడంలో తప్పు లేదని, అయితే ఇతర పార్టీల నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టేలా సంబరాలు జరుపుకోవద్దని సూచించారు.


కర్నూలు | నంద్యాల
వార్త
5 జూన్, 2024 బుధవారం పేజీలు 4


# వార్..ఒన్‌సైడ్..!



**అక్కచెల్లెమ్మ.. అవ్వతాతలు.. చితకొట్టారు**

**సార్వత్రికల ఎన్నికల కౌంటింగులో వైసిపి పార్టీ అభ్యర్థిలను అక్కచెల్లెమ్మ, అవ్వతాతు, రైతన్నలు చితకొట్టారు నంద్యాల జిల్లాలో ఉన్న 7స్థానాలను తెలుగు దేశం పార్టి అభ్యర్థులు క్లిన్ చిట్ చేసి వార్ వన్‌సైడంటు నిరూపించారు.**



**నంద్యాల జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:**
జిల్లాలోని అన్ని నియోజక వర్గాంలో ఏ రౌండు చూసిన వార్‌వన్‌సైడుగానే కౌంటింగు మొత్తం అంతము వరకు సాగింది. బనగానపల్లె నియోజక వర్గాలో ఒక్క మొదటి రౌండు మాత్రమే 1162 ఓట్లు మెజార్టి వచ్చింది మిగతా 23 రౌండు వార్‌వన్‌సైడే అనరే రీతిలో రౌండు రౌండు వేలల్లో బిసి మెజార్టి సాదిస్తు వచ్చారు. ఏ మండలంలోని చూసిన ఏ గ్రామంలో చూసిన తెలుగు దేశం అదిఖ్యత కనబరుస్తు వచ్చిందవి, కౌంటింగు ముగిసే సమయానికి 25,560ట్లో బారీ మెజార్టితో విజయం సాదించారు. అయితే బిసి విజయం అనేది నల్లేకు మీద నడకే అన్న కూడా వైసిపి నాయకులు చివరి నిమిషము వరకు మేకపోతు గాంభీర్యము ప్రదర్శిం చారు. చివరికి రాష్ట్రం విద్యాశాఖ మంత్రి బోత్స ప్రమాణస్వీకారము అక్కడ ఏర్పాట్లు చేసే వసతులు గురించి తెగా ప్రమాచారము చేశారు.కాని బోల్లపద్దారు నంద్యాల నియోజక వర్గంలో మొదటి అందరూ అక్కడ నెక్కన్ ప్రచారము సాగింది. ఒకానోక సమంలో ఫరూక్‌కు ఓటమి తతప్పదని అందరు విష ప్రచారముతో పాటు ఎజ్జిట్ పోల్‌స సైతము అయనకు విజయం లేదని చెప్పాయి కాని అన్నింటిని తలక్రిందుల చేస్తు ప్రతి రౌండు సతగ్గా చాటు అదిఖ్యత సాదిస్తున్నా అందరి నోళ్లకు తాళము చేశారు. ప్రచారములో చివరి నిమిషమంలో వైసిపి అభ్యర్థి శిల్పారవి పక్షాన సినిమా హారో అల్లుఅర్జున వచ్చిన కూడా ఫరూక్ విజయం వార్‌వన్‌సైడుగా మారి ప్రతి రౌండులో అయనే సత్తా చాటి 11952ఓట్ల మెజార్టితో విజయం సాదించారు. డోన్‌లో కోట్ల బుగ్గన పోటీ రసవత్తారంగా సాగింది.అక్కడ రాష్ట్రంలో ఎక్కడ లేని అబివృద్ది జరిగిన నిజాయితీకి నిలువెత్తు సాక్షిగా నిలిచిన కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి బుగ్గనపై 6400ఓట్ల మెజార్టితో విజయం సాదించారు. అలాగే అళ్లగడ్డలో తల్లిదండ్రులు లేక పోయిన చినా న్నరి తమ్ముడు భూమా జగత విఖ్యాత్‌నే వెంటబెట్టుకుని ప్రచారము చేశారు అఖిల ప్రియ ఒకానోక సమయంలో అమె శత్రువులందరు ఏకమైన ఓడించాలని చూశారు కాని ప్రతి రౌండు అదిఖ్యత కనబరుస్తు 11702ఓట్ల మెజార్టితో విజయం సాదించారు.ఇక పాణ్యంలో అరు ఏడు సార్లు యంయల్ఎగా పని చేసి డబుల్ హట్రిక్ కొట్టిన కాటసాని రాంభూపాల్‌రెడ్డి గౌరు చరిత 38509ఓట్ల మెజార్టితో విజయం సాదించారు. అలాగే కోట్లు ప్రజలపై వెదజల్లిన కూడా శ్రీశైలం ఓటర్లు ఏమి లేని బుడ్డాకు 6041ఓట్లతో పట్టము కట్టారు.అలాగే ఎస్సి రిజర్వు నియోజక వర్గమైన నందికోట్కూరులో గిత్తా జయసూర్య 9872ఓట్ల మెజార్టితో విజయం సాదించారు వైసిపిని మట్టి

# ఓటరు తీర్పు ..!

- కర్నూలు జిల్లాలో రెండింట వైసిపి...
ఐదింట తెలుగుదేశం
- జిల్లా మంత్రి బుగ్గనకు తప్పని ఓటమి
- తెలుగుదేశం శ్రేణులలో ఆనందోత్సహాలు



**ఎవరి అంచనాలకు అందకుండా ఓటరు తీర్పునిచ్చాడు. ఎగ్జిట్ పోల్స్.. రాజకీయ విశ్లేషణలు.. అంచనాలు అంటూ రకరకాలుగా కథనాలు వెలువడిన నేపథ్యంలో... ఓటరు తీర్పు ఆశ్చర్యం కలిగించింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో క్లీన్ స్వీప్ చేస్తుందని ఎవరు అంచనా వేయలేదు. కానీ ఓటరన్న మాత్రం తెలుగుదేశం పార్టీకి అద్భుతమైన మెజార్టీని ఇచ్చి అధికారం చేతికి ఇచ్చాడు. గత ప్రభుత్వ వైఫల్యాలపై ఓటరు తీవ్ర నిరసన తెలిపాడనడంలో సందేహం లేదు. గత వైసిపి ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాలు చేసిన... రాష్ట్ర అభివృద్ధిని వెనక్కు నెట్టింది అన్న కోణంలో ఓటరు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అదే క్రమంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు చెప్పిన మాటలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీపై నమ్మకంతో ఈ దఫా అధికారం ఇచ్చాడు. అధికారం ఇవ్వడం కూడా ఆశామాసిగా కాదు... ప్రతిపక్ష హోదా లేని స్థాయిలో ప్రతిపక్షాన్ని నిలబెట్టి... పూర్తిస్థాయిలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీని ఇచ్చాడు. దీంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల్లో మునిగితేలుతున్నాయి. ఒక దశలో టిడిపి నేతలు సైతం అంచనా వేయలేని విధంగా ఫలితాలు వచ్చి టిడిపిని అందలం ఎక్కించాయి. ఏది ఏమైనా సార్వత్రిక ఎన్నికలలో ఓటరు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వం మారిపోయింది.**

**కర్నూలు. జూన్ 4. ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ జోరు బాగా కనిపించింది. ఏడు నియోజక వర్గాలు ఉండగా అందులో ఐదు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ విజయదంఖా మోగించింది. రెండు నియోజకవర్గాల్లో మాత్రమే వైసిపి ప్రభావం చూపించింది. ఇక కర్నూలు పార్లమెంట్లోనూ తెలుగు దేశం పార్టీ హవా ఉంది. కర్నూలు జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ కుమారుడు టీజీ భరత్ పోటీ చేశారు. ఆయనకు ప్రత్యర్థిగా వైఎస్సార్సీపీ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ మహమ్మద్ పోటీ చేశారు. మైనార్టీ ఓట్లు ఇక్కడ విజయాన్ని ప్రభా వితం చేస్తాయని అనుకున్నప్పటికీ ఫలితాల్లో మాత్రం టీజీ భరత్ గెలిచాడు. 19300 ఓట్ల మెజార్టీతో భరత్ గెలు పొందారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన కోడుమూరు నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆది మూలపు సురేష్ సోదరుడు సతీష్ బరిలో దిగాడు. తెలుగుదేశం పార్టీ నుంచి బొగ్గుల దస్తగిరి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థికి కోడుమూరు నియోజక వర్గంలో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మద్దతుగా నిలవగా... టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరికి విష్ణు వర్ధన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. ఎవరు గెలుస్తారనే విషయంలో పోటా పోటీగా ప్రచారం సాగింది. చివరకు టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి 21,746 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పత్తికొండ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బరిలో దిగారు. ప్రత్యర్థిగా టిడిపి పార్టీ నుంచి కేఈ శ్యాంబాబు పోటీ చేశారు. మొదటి నుంచి వైఎస్ఆర్సిపి గెలుస్తుందని భావించినప్పటికీ టిడిపి గెలిచింది. కౌంటింగ్ విషయంలోనూ...


• వివరాలు 2లో


## చరిత్ర సృష్టించిన బైరెడ్డి శబరి.. బారీ మెజార్టితో విజయం



**నంద్యాల,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిది**
నంద్యాల పార్లమెంటుతో బైరెడ్డి శబరి బారీ విజయం సాదించి చరిత్ర సృష్టించారు. తండ్రి పరపతితో రాజకీయాల్లో అడుగు పెట్టి బిజెపి జిల్లా అద్యక్షురాలుగా కొనసాగుతూ చివరి నిమిషములో తండ్రి బైరెడ్డి రాజశేఖరెడ్డి ప్రోత్సహంతో తెలుగు దేవం తీర్థము పుచ్చుకున్నారు.దీనితో పార్టి అద్యక్షులు చంద్రబాబునాయుడు అమెకు నంద్యాల పార్లమెంటు సీటు అప్పగించారు. దీనితో ప్రత్యర్థి అయిన పోచా అపజయము ప్రచారములోనే కనిపించింది. ప్రచారములో కూడా నిత్యము రైతుల పక్షాన నీటి నిల్వలపైన తన ప్రచార అస్త్రాలుగా వాడకున్నారు.మొదటి సారి ప్రత్యక్షరాజకీయాల్లో వచ్చి మొట్టమొదటనే ఎకంగా మెంబరు అప్‌పార్లమెంటు మెంబరుగా ఎంపిక అయ్యారు అది కూడా బారీ మెజార్టితో విజయం సాదించారు.తన సమీప అభ్యర్తి పోచా బ్రహ ఓమన్దరెడ్డిపై 1.17లక్షల ఓట్లు మెజార్టితో విజయం సాదించారు.

## ప్రజల మార్పుకు..తీర్పు..!

**- కూటమికి పట్టం కట్టిన ఆదోని ప్రజలు**
**- 18,563ఓట్ల మెజార్టీతో డాక్టర్ పార్థసారథి విజయం**



**ఆదోని,జూన్ 4,ప్రభాతవార్త**
నియోజకవర్గంలో మంగళవారం వెలువడిన ఫలితాల్లో ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పార్థసారథి వాల్మీకి 18,563ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆదోని ప్రజలు ఆదోని అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేని మారిస్తే అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశ్యంతో అభివృద్ధి కోసం ఎమ్మెల్యేని మార్పు చేసినట్లు ఈ తీర్పు కనబడుతుంది. ఆదోని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పార్థసారథి విజయం సాధించడంతో అభిమానులు పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర బైపాస్ దగ్గర అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని నాగలాపురం, ఇస్వి,కపటి, కుప్పగల్, చిన్న హరివాణం,ధణాపురం తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు,కార్యకర్తలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయించి స్వీట్లు పంచుకుని,టపాకాయలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు.



# డోన్ ఎంఎల్ఏగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

**: మంత్రి బుగ్గనపై 6049ఓట్ల మెజారిటీతో ఘనవిజయం**
**: 15ఏళ్ళ తర్వాత డోన్ కోటపై ఎగిరిన టిడిపి జెండా**
**: కోట్లకు లభించిన ఓట్లు 93523, బుగ్గనకు 87474**
**: మొదటినుంచి ఆదిక్యత కనబర్చిన కోట్ల సూర్య**



**డోన్, జూన్ 4, ప్రభాతవార్త**
డోన్ ఎంఎల్ఏగా మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అనూహ్య విజయం సాదించారు. మొదటినుంచి రాష్ట్రంలోనే ఎంతో ఆసక్తిని రేకెత్తించిన నియోజకవర్గాల్లో ప్రధానమైన డోన్ నియోజకవర్గంనుంచి రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజారెడ్డి వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థిగా, టిడిపి అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిలు పోటీచేసారు. మొదటినుంచి కూడా ఇరువురి మద్య పోటీ ఎంతో రసతవత్తరంగా సాగి పోటీ నువ్వానేనా అన్నరీతిలో ప్రచార సరళిసైతం కొనసాగింది. బుగ్గన రాజారెడ్డి తన హ్యాట్రిక్ విజయంకోసం చేసిన ప్రయత్నం ఫలించకపోగా కోట్ల కుటుంబంపై డోన్ నియోజకవర్గ ప్రజలకున్న నమ్మకం కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని విజయతీరాలవైపుకు తీసుకెళ్లింది. దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి మొదలెట్టిన కోట్ల వర్గం బేస్‌మెంట్‌కు 2004లో ఎంఎల్ఏగా కోట్ల సుజాతమ్మ విజయం సాదించిన తర్వాత దాన్ని మరింత పటిష్టవంతంగా తయారుచేసింది. దీంతో ఎన్నికలు రెండు నెలలు ముందుగా డోన్ పోటీబరిలోకి పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అనూహ్యంగా కోట్ల సూర్యను బుగ్గనపై పోటీకి దించారు. దీనికితోడు ఎన్నికల ప్రచారసరళి మొదలైన నాటినుంచి కోట్ల సుజాతమ్మ తనదైన శైలిలో రాజకీయ వ్యూహాన్ని మలచుకుంటూ వైసిపిలోని వర్గాన్ని తనవైపుకు తిప్పుకోవడంలో పూర్తిగా సఫలీకృతురాలైంది. దీంతో సుజాతమ్మ పద్ద తీరు ఆమె పన్నిన వ్యూహానికి జనంలో కోట్ల సూర్యపట్ల ఒక హైప్ క్రియేట్ కాగలిగింది. ఇదే ప్రజలను పోలింగ్ బూత్‌లవద్ద కోట్ల సూర్యకు మద్దతుగా ఓట్ల కుమ్మరించేలా చేయడంతో కోట్ల సూర్య విజయం కౌంటింగ్ ప్రారంభమైన మొదటినుంచికూడా ఆద్యంతం ఆదిక్యతను కనబరుస్తూ అన్ని రౌండ్లలోనూ మెజారిటితో అలవోకగా విజయం సాదించారు.

**ఎంపిగా మొదలై...మొదటిసారి ఎంఎల్ఏగా....**
కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి రాజకీయ ప్రస్తానం 1994లో మొట్టమొదటిసారిగా కర్నూలు ఎంపిగా విజయం సాదించడంతో ప్రారంభమైంది. మూడు పర్యాయాలు ఎంపిగా విజయం సాదించిన కోట్ల సూర్య కేంద్రరాజకీయాల్లోనే చక్రం తిప్పుతూ కేంద్ర మంత్రిగా కూడా పనిచేసారు. అయితే రాజకీయ సమీకరణలతో మొట్టమొదటిసారిగా ఎంఎల్ఏగా విజయం సాదించి రాష్ట్ర అసెంబ్లీలో సూర్య అడుగిడబోతున్నారు. ఎంతో రాజకీయ అనుభవం వున్న కోట్ల ఎంఎల్‌గా మాత్రం మొదటిసారి ఎన్నికై రాష్ట్ర రాజకీయాల్లో ఆరంగేట్రం చేస్తున్నారు.

**6049 ఓట్ల మెజారిటీతో ఘన విజయం:**
బుగ్గన రాజారెడ్డిపై కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి 6049ఓట్ల మెజారిటీతో విజయం సాదించారు. మొత్తం ఓట్లలో 93523 ఓట్లు కోట్ల సూర్యకు లభించగా, బుగ్గనకు 97474 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి గార్లపాటి మద్దిలేటికి 3961 ఓట్లు లభించాయి. ఓటింగ్ శాతం కోట్ల సూర్యకు 49.19శాతం నమోదుకాగా బుగ్గనకు 46.01ఓట్ల శాతం నమోదైంది. కౌంటింగ్ ప్రారంబమైన అన్ని రౌండ్లలోనూ మూడు రౌండ్లు మినహా అన్నింటిలో కోట్ల సూర్యనే మెజార్టీ కనబరుస్తూ వచ్చారు. మూడు మండలాల్లోని పల్లెలతోపాటు బేతంచెర్ల, డోన్, ప్యాపిలి పట్టణాలు సైతం కోట్ల సూర్యకు మద్దతుగా నిల్చి మెజార్టీని ఇవ్వడంతో 6049ఓట్ల మెజార్టితో కోట్ల ఘన విజయం సాదంచారు.

**అంబరం అంటిన సంబరాలు:**
పార్టీ కార్యాలయంవద్ద టిడిపి సంబరాలు అంబరాన్ని అంటాయి. కోట్ల సుజాతమ్మ పార్టీ కార్యాలయంలోనే వుంటూ వస్తున్న ఫలితాలతో కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కోట్ల సూర్యకు కౌంటింగ్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి ఎంఎల్ఏ డిక్లరేషన్ పత్రాన్ని అందజేసారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కోట్ల గిరిధర్‌రెడ్డి, ఓం ప్రకాష్, నల్లమేకలపల్లి భాష్కర్‌రెడ్డి, వలసల రామక్రిష్ణ, నాగేశ్వరరావు యాదవ్, శ్రీనివాసులు, కేశన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఓటమిని తట్టుకోక.. ఆగిన గుండె..

**- టీవీ చూస్తూ కుప్పకూలిన చిన్నతుంబళం ఉరుకుందప్ప**



**పెద్దకడుబూరు,జూన్ 4,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన స్థానిక ఎస్‌సి కాలనీలో నివాసం ఉంటున్న వైసిపి సీనియర్ కార్యకర్త చిన్నతుంబళం ఉరకుందప్ప వైసిపి ఓటమిని జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతిచెందినట్లు మృతుని బంధువులు విలేకర్లకు తెలిపారు. మంగళవారం ఎన్నికల ఫలితాలు విడుదలైన సందర్భంగా వైసిపి దారుణంగా ఓడిపోవడంతో మనోవేదనకు గురైన ఉరుకుందప్ప టీవీ చూస్తూ కింద పడిపోయారని కుటుంబ సభ్యులు అప్రమత్తమై చూసేలోపు గుండెపోటుతో మృతిచెందారని మృతుడు కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఉరుకుందప్ప మృతి భాదాకరమని వైసిపి నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పేద కుటుంబమైన ఉరుకుందప్ప కుటుంబానికి వైసిపి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉండాలని కాలనీవాసులు కోరారు.
















# వి(జయ)మే లక్ష్యంగా..!

- సూపర్ సిక్స్..గెలుపు సక్సెస్
- ఎమ్మిగనూరులో సైకిల్ జోరు
- తండ్రికి తగ్గ తనయుడు..జయనాగేశ్వర రెడ్డి
- 2014 అభివృద్దే.. 2024 గెలుపుకు సోపానాలు



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 04 ప్రభాతవార్త:**
ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 2014 ఎన్నికల్లో నువ్వా..నేనా అన్నట్టుగా ఉత్యంఠగా సాగింది. కూటమి అభ్యర్థిగా బివి.జయనాగేశ్వర రెడ్డి పోటీ చేయగా..వైసిపి అభ్యర్థిగా బుట్టా రేణుక పోటీ చేశారు. గతంలో ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపికే అనుకూల ఫలితాలు వచ్చాయి. అయితే వేర్వేరు కారణాల వల్ల వైసిపి ఈ ఎన్నికల్లో బుట్టా రేణుకకు టికెట్ ఇవ్వడం జరిగింది. బివి.జయనాగేశ్వర రెడ్డి నన్ను గెలిపిస్తే కూటమి ఇచ్చిన హామీలతో పాటు మరికొన్ని హామీలను అమలు చేస్తానని, ఎమ్మిగనూరు నియోజక వర్గాన్ని అభివృద్ది చేసి చూపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వైసిపి సంక్షేమ పథకాలపై ఇక్కడి ప్రజల్లో పాజిటివ్ ఒపీనియన్ ఉండటం ఆయనకు కలసి వచ్చిందని చెప్పవచ్చు. ఎమ్మిగనూరు నియోజవర్గంలోని సమస్యలపై ఆయనకు పూర్తి స్థాయిలో అవగాహన ఉండటంతో ఎమ్మిగనూరును అభివృద్ధి చేసే సరైన నేత బివి.జయనాగేశ్వర రెడ్డి అని భావించి ప్రజలు ఆయనకే పట్టం కట్టారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం ఫలితం భారీ మెజారిటీతో బివి.జయనాగేశ్వర రెడ్డి విజయం సాధించడం కూటమి నేతల్లో సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.

**- తండ్రి మాట కోసం..!**

ఎమ్మిగనూరు టిడిపికి కంచుకోట. గత ఎన్నికల్లో వైసిపి గాలిలో ఈ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ అభ్యర్థి చెన్నకేశవ రెడ్డి గెలుపొందారు. అయితే ఈ సారి ఈ నియోజవకరగం నుంచి కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి బివి.మోహన్ రెడ్డి తనయుడు బివి.జయనాగేశ్వర రెడ్డి బరిలో నిలిచారు. 2014 ఎన్నికల్లో కూడా బివి.జయనాగేశ్వర రెడ్డి ఇదే నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2019లో బరిలో దిగిన జయనాగేశ్వర రెడ్డి..చెన్నకేశవ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే గత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలైన ప్రజల మధ్య ఉంటూ..వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. ఇక ఎమ్మెల్యేగా ఓడినా, గెలిచినా ఎమ్మిగనూరు మాత్రం వదలవద్దంటూ..తన తండ్రి తన వద్ద మాట తీసుకున్నారని నాగేశ్వర రెడ్డి తరచు తెలిపేవారు. దీంతో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని వదలకుండా ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు వెళ్లేవారు.

**- తండ్రికి తగ్గ తనయుడు..జయనాగేశ్వరుడు**

ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి ఐదు సార్లు మంత్రిగా..ఆరు సార్లు శాసన సభ్యునిగా గెలిచి ప్రజల్లో స్థానం కల్పించుకున్న స్వర్గీయ మాజీ మంత్రి బివి.మోహన్ రెడ్డి తనయుడు డాక్టర్ వృత్తిలో రాణించి తన తండ్రి మొదలు పెట్టిన రాజకీయాన్ని చివరి వరకు నడిపియాలన్న ఉద్దేశంతో తన తండ్రి బివి.మోహన్ రెడ్డి రాజకీయ వారసుడిగా ఎమ్మిగనూరు నియోజక వర్గంలో అనతి కాలంలోనే ప్రజా మనన్నలు పొంది ఎన్నికల్లో నిలబడి అత్యధిక మెజార్టీతో ప్రజల ఆశీస్సులతో ఎమ్మిగనూరు శాసన సభ్యునిగా ఎన్నిక కాబడి ప్రమాణస్వీకారం రోజు నుండే ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్.బివి. జయనాగేశ్వర రెడ్డి తన తండ్రి ఆశయాన్ని చేతపూని ప్రజలలో దూసుకెళ్లారు. గెలిచిన రెండేళ్లలోనే ఎమ్మిగనూరును 60 శాతం వరకు అభివృద్ధిని పూర్తి చేసి తన త ండ్రి పేరును నిలబెట్టడమే కాక తన పేరును ప్రజల్లో ఉండే విధంగా రాజకీయ పాలన కొనసాగిస్తూ వచ్చారు. పట్టణంలో గుంతలమయమైన రోడ్లను, డ్రైనేజీ కాలువలను, వీధి లైట్లను ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది తలెత్తకుండా వార్డులలో నీటి ట్యాంకులను ఏర్పాటు చేసి రెండు పూటల ప్రజలకు తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు వెళ్లారు. దీంతో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నాడు చేసిన అభివృద్దే..2024 ఎన్నికల్లో నేడు ఆయన గెలుపుకు సాధ్యపడింది.

**- సూపర్ సిక్స్..గెలుపు సక్సెస్**

తమ్ముళ్లు కదంతొక్కుతూ.. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో సూపర్ సిక్స్ పథకాలపై గర్జించారు. ర్యాలీలు, ఆందోళనలు, ఇంటింటా కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. ప్రజల ఆలోచనలో మార్పు తెచ్చేలా వారికి ప్రభుత్వ వైఫల్యాలపై వివరించారు. రాష్ట్రంలో మూలనపడిన అభివృద్ధి పనులను ఎత్తి చూపుతూ తెలుగు దేశం పార్టీ చేపట్టిన ప్రజాగళం కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అపూర్వ స్పందన లభించింది. ప్రతి ఇంటి నుంచి సానుకూలత కనిపించింది. ప్రాంతాలు, కులాలు, మతాలు, రాజకీయాలకతీతంగా ప్రజలు తమ అభిప్రాయాలను టిడిపి నేతలకు వివరిస్తూ వచ్చారు. ఆరంభంలోనే మంచి స్పందన వస్తుండటం టిడిపి నాయకుల్లో ఉత్సాహన్ని పెంచింది. సూపర్ సిక్స్ పథకాలతో తెలుగు తమ్ముళ్ళులో నూతన జోష్ నింపింది. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని అన్ని మండాలలకు శ్రీకారం చుట్టారు. ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలంలో టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల అములపై చర్చిస్తూ ముందుకు సాగుతూ వచ్చారు. ప్రజల ఆలోచనలో మార్పు తెచ్చేలా వారికి ప్రభుత్వ వైఫల్యాలపై వివరించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయనాగేశ్వర రెడ్డి ప్రత్యేకంగా దృష్టిసారించారు. గత అనుభవాల దృష్ట్యా ఎక్కడా లోపాలకు తావివ్వకుండా అన్ని మండలాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు కొనసాగించేలా ప్రణాళిక వేసుకొవడం జరిగింది. అందులో భాగంగా ప్రతి మండలంలో జరిగే కార్యక్రమంలో టిడిపి శ్రేణులు ఉత్సాహంగా పాల్గోన్నారు. పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలే..నేడు టిడిపి గెలుపు సక్సెస్ కారణంగా చెప్పవచ్చు.

# ఓటరు తీర్పు ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మొదటి 5 రౌండ్ల వరకు టిడిపి అభ్యర్థి వెనుకంజలో ఉన్నాడు. వైఎస్ఆర్సిపి అభ్యర్థి శ్రీదేవి ముందున్నారు. చివరి ఫలితాలు వచ్చేసరికి శ్యాంబాబు 15,200 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. ఎమ్మిగనూరు నుంచి మాజీ ఎంపీ బుట్టా రేణుక వైసీపీ అభ్యర్థిగా రేసులో నిలబడ్డారు. తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ మంత్రి కుమారుడు బీవీ జయ నాగేశ్వరరెడ్డి పోటీ చేశారు. ఆర్థికంగా బలంగా ఉన్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి పోల్ మేనేజ్మెంట్ బాగా చేశారని... ఆమె గెలుపొందుతారని భావించారు. కానీ చివరకు బివి జయ నాగేశ్వర్ రెడ్డి విజయం సాధించారు.

ఆదోని నియోజకవర్గంలో సిట్టింగ్ శాసనసభ్యుడు సాయి ప్రసాద్ రెడ్డి వైసీపీ పార్టీ నుంచి పోటీ చేశారు. ఆయనకు ప్రత్యర్థిగా కూటమి నుంచి బిజెపి అభ్యర్థిగా పార్థసారధి పోటీ చేశారు. మొదట్లో సాయి ప్రసాద్ రెడ్డి అసలు ప్రచారం కూడా చేసుకోవాల్సిన అవసరం లేదని... అక్కడే నాయకులు మాట్లాడారు. అంతగా పార్థసారధి రెడ్డి వెనుకబడ్డారని... వైసీపీ అభ్యర్థి గెలుపొందుతారని అందరూ భావించారు. కానీ ఫలితాల్లో మాత్రం బిజెపి అభ్యర్థి పార్థసారథి 18,520 ఓట్ల మెజార్టీతో గెలిచారు. మంత్రాలయం నియోజకవర్గం నుంచి సిట్టింగ్ శాసనసభ్యుడు బాలనాగిరెడ్డి వైఎస్ఆర్సిపి నుంచి పోటీ చేయగా... ప్రత్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి రాఘవేంద్ర రెడ్డి పోటీ చేశారు. ఇక్కడ మొదటి నుండి బాలనాగిరెడ్డి గెలుస్తారని అంచనాలే ఉన్నాయి. అదే క్రమంలో బాలనాగిరెడ్డి 12,843 కోట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆలూరు నియోజకవర్గం నుంచి కౌంటింగ్ విషయంలో కొంత వివాదం నెలకొంది. రీకౌంటింగ్ చేయాలంటూ టిడిపి అభ్యర్థి డిమాండ్ చేశారు. ఆ విషయం పరిశీలనలో ఉంది. కాగా ఆలూరు నుంచి వైయస్సార్సీపి అభ్యర్థిగా బి.విరూపాక్షి పోటీ చేశారు. తెలుగుదేశం పార్టీ నుంచి వీరభద్ర గౌడ్ పోటీ చేశారు. ఇద్దరి మధ్య పోటీ నువ్వా నేనా అనే స్థాయిలో సాగింది. అయితే వైఎస్ఆర్సిపి అభ్యరి 2,851 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇక పార్లమెంట్ విషయానికి వస్తే అక్కడ కూడా సైకిల్ హవానే సాగింది. కర్నూలు వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రస్తుత కర్నూలు నగర మేయర్ వైయస్సార్సీపి జిల్లా మాజీ అధ్యక్షుడు బి వై రామయ్య పోటీ చేశారు. తెలుగుదేశం పార్టీ నుంచి బస్తిపాటి నాగరాజు పోటీ చేశారు. ఇద్దరి మధ్య పోటీ రసవత్తరంగా సాగింది. అయితే ఇద్దరు అభ్యర్థులు అసెంబ్లీ అభ్యర్థుల బల బలాల మీదనే ఆధారపడి ప్రచారం చేశారు. అసెంబ్లీ అభ్యర్థులు తెలుగుదేశం అభ్యర్థులు అసెంబ్లీల వారీగా తెలుగుదేశం అభ్యర్థులు గెలుపొందడంతో ఎంపీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పార్టీ నాగరాజు గెలుపొందారు. మొత్తం మీద కర్నూలు జిల్లాలో సైకిల్ హవా బాగా ఉంది. ఈ ఫలితాలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులలో ఉత్సాహం నెలకొంది. ఎక్కడికి ఎక్కడ సంబరాలు జరుపుకుంటున్నారు. మొత్తం మీద తెలుగుదేశం పార్టీ హవా జిల్లాలో బాగా కనిపించింది. ఈ ఫలితాలతో జిల్లాలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని చెప్పడంలో సందేహం లేదు. తాజా ఫలితాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్కడికక్కడ ఆనంద ఉత్సవాలు జరుపుకుంటున్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో ఉదయం ఐదు రౌండ్లు ముగియగానే తెలుగుదేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు బిటి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రస్తుత జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి రాయలసీమ యూనివర్సిటీ కౌంటింగ్ కేంద్రంలో ఉండి అక్కడ పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ విజయాలకు సంబంధించిన విశేషాలను తన పార్టీ నేతలతో పంచుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీకి ఓటరు ఇచ్చిన తీర్పు అద్భుతంగా ఉందని ఓటరు ఆశలను ఒమ్ము చేయకుండా ప్రజాసేవ చేస్తామని ఆయన వివరించారు.

## నందికొట్కూరులో తెలుగుదేశం పార్టీ సంభరాలు



**నందికొట్కూరు, జూన్ 4, ప్రభాతవార్త:**
నందికొట్కూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గిత్తా జయసూర్య అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో పట్టణంలో నాయకులు అభిమానులు భాణాసంచా కాల్చి సంభరాలు చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి విజయ ధుంధుభి మోగించడంతో సంభరాలు అంభరాన్ని అంటాయి. పటేల్ కూడలీ, రబ్బానీ కాంప్లెక్స్ వద్ద పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు చేరుకొని సి,యం.చంద్రబాబుకు జై అంటూ నినాదాలు చేస్తూ స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లా రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్, నరసింహ్ములు తదితరులు పాల్గోన్నారు.

## సంబరాలు చేసుకున్న టిడిపి కార్యకర్తలు



**పెద్దకడుబూరు, జూన్ 4, ప్రభాతవార్త**
మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి విజయదుంబి మోగించడంతో పెద్దకడుబూరు మండలంలో ఆయా గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచుకున్నారు. తెలుగుదేశం కూటమి రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూలేని విధంగా దాదాపు 165సీట్లు కైవసం చేసుకుని సిఎం పీఠాన్ని దక్కించుకోవడంతో టిడిపి కార్యకర్తలు ఈలలు, కేకలు వేస్తూ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపి కార్యకర్తలు సైకిల్‌కు ఫ్యాన్‌ను కట్టుకుని కిలోమీటర్ మేర ఈడ్చికెళ్లారు. ఫ్యాన్‌కు రెక్కలు విరిగాయని సైకిల్ స్పీడును ఇక ఎవ్వరు ఆపలేరని చంద్రబాబు సిఎం అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పలువురు టిడిపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీశైల దర్శనం.. సకలపాపహరణం..!

**ఆత్మకూరు జూన్ 4 ప్రభాతవార్త**
ఇక్ష్వాకులు, రెడ్డి రాజులు, చాళుక్యులు, కాకతీయులు, ముసునూరి, పెమ్మసాని, విజయనగర లాంటి రాజులు ఎందరో సేవలు చేసిన మహాక్షేత్రం.పాండవులు, శ్రీరాముడు లాంటి పురాణ పురుషులు పూజలు చేసిన శ్రీమల్లికార్జునుని పవిత్రధామం. శ్రీశైల దేవస్థానమునకు రక్షణ కొరకు కొందరు రాజులు చుట్టూ కోట లాంటి పటిష్ఠ కట్టడము నిర్మించారు. నాలుగు వైపులా నాలుగు పెద్ద ద్వారములు, సుదూరానికి సైతం కానవచ్చే బ్రహ్మాండమైన నాలుగు గోపురాలు, అత్యద్భుతమైన కట్టడాలుగా దేవాలయాలు నిర్మించారు. శ్రీశైలం ఒక భాస్కర క్షేత్రము %ళి3ఠి% శ్రీశైలం ద్వాదశ జ్యోతిర్లింగాలలో రెండవది, అష్టాదశ శక్తి పీఠాలలో ఆరవది, దశ భాస్కర క్షేత్రములలో శ్రీశైలం ఆరవది.

**శాసనాధారాలు :** శ్రీశైలం చరిత్రకు ఆధారాలుగా ఉన్న శాసనాల్లో మొదటిది సా.శ.6వ శతాబ్ది నాటిది. ఆరవ శతాబ్ది నాటి మైసూరులోని కదంబరాజుల తాల్గుండి శాసనంలో మొదటిసారి శ్రీశైలం పేరు కనిపిస్తోంది.

**సాహిత్యాధారాలు:** తెలుగు, తమిళ, కన్నడ గ్రంథాల్లో దీని ప్రశంస విస్తారంగా కనిపిస్తోంది. సా.శ. 6, 7 శాతాబ్దాల నాటి తమిళ శైవ గ్రంథం తేవరంలో అప్పర్, సుందర్, నమ్మందర్ అనే పేర్లున్న భక్తకవులు శ్రీశైలాన్ని గురించి గానం చేశారు. తిరుప్పాపురం (శ్రీపర్వతం) అని పేర్కొన్నారు. సా.శ.14వ శతాబ్దం నాటి శైవకవియైన పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రములో కరమొప్పు దక్షిణ కైలాసము అంటూ శ్రీశైలాన్ని కీర్తించారు.తెలుగు సాహిత్యంలో తొలి యాత్రాచరిత్రగా పేరొందిన కాశీయాత్ర చరిత్రలో శ్రీశైలం 1830ల నాడు ఎలా ఉందన్న వివరాలు దొరుకుతున్నాయి. 1830లో చెన్నపట్టణం నుంచి కాశీకి యాత్రగా వెళ్ళిన గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య ఆ ఏడాది జూన్ 16 నాటికి శ్రీశైలం చేరుకున్నారు. ఆయన వ్రాసిన దాని ప్రకారం 1830ల్లో ఈ ప్రాంతం కందనూరు నవాబు అధీనంలో ఉండేది. శ్రీశైలం కొండమీద వాసయోగ్యమైన పరిస్థితులు లేకపోవడమూ, క్రూరమృగాల భీతి ఉండడంతో ఈ ఆలయాల అర్చకులు, కందనూరు నవాబు తరపున యాత్రికుల నుంచి హాశ్శీలు తీసుకునే ముసద్దీలు ఆత్మకూరు పట్టణంలో కాపురం ఉండేవారు. ఉత్సవాలకు వచ్చే సాధారణ భక్తులకు ఒక్కొక్కరికీ రూ.7, గుర్రానికి రూ.5, అభిషేకానికి రూ.3, వాహనోత్సవం చేయిస్తే ఉత్సవపు సెలవులు కాక రూ.43, దర్పణసేవోత్సవానికి రూ.3 ప్రకారం నవాబుకు చెల్లించాల్సివచ్చేది. శ్రీశైలానికి వెళ్ళే నాలుగు బాటల్లో ఆత్మకూరు బాట తప్ప మిగిలిన దారులు ఉత్సవాలు కాని సామాన్యమైన దినాల్లో వెళ్లేందుకు వీలే లేని స్థితిలో ఉండేవి. చెంచువాళ్ళ భయం, అడవి జంతువుల భయం విస్తరించివుండేది. చెంచువాళ్ళు ఆటవికులైనా అప్పట్లో చాలామంది దారినపోయే యాత్రికులను యాచించి తినే అలవాటు పడ్డారని వ్రాసుకున్నారు. ప్రతిరోజూ పల్లకీసేవ జరిగేది. చైత్రమాసంలో భ్రమరాంబ అమ్మవారికి తామసపూజలు జరిగేవి. అర్చకులు ఒకరొకరు మార్చి మార్చి డ్యూటీలు చేసుకునేవారని ఉంది.%ళి4ఠి



**స్థల పురాణం :** పూర్వం అరుణాసురడు అనే రాక్షసుడు ఈ ప్రపంచాన్ని పరిపాలించేవాడు. అతను చాలా కాలం పాటు గాయత్రీ మత్రం జపిస్తూ బ్రహ్మ కోసం తపస్సు చేసి ద్విపాదాలచే, చతుష్పాదాలచే మరణం లేకుండా వరం పొందాడు. వరం ప్రభావంతో భయపడిన దేవతలు ఆదిశక్తిని ప్రార్థించారు. అమ్మవారు ప్రత్యక్షమయి అరుణాసురుడు తన భక్తుడని గాయత్రీ మంత్రం జపిస్తున్నంతవరకు అతనిని ఎవరూ ఏమీ చేయలేరని చెపుతుంది. తర్వాత దేవతలు పథకం ప్రకారం దేవతల గురువు అయిన బృహస్పతిని అరుణాసురుని దగ్గరికి పంపిస్తారు. అరుణాసురుడు దేవ గురువు బృహస్పతి రాక గురించి ఆశ్చర్యం వ్యక్త పరుచగా, బృహస్పతి అందుకు నమాధానంగా ఇద్దరం ఒకే అమ్మవారిని గాయత్రీ మంత్రంతో పూజ చేస్తున్నామని, కాబట్టి ఈరాకలో వింత ఏమి లేదని చెపుతాడు. అందుకు అరుణాసురుడు దేవతలు పూజ చేసే అమ్మవారిని నేను ఎందుకు పూజ చేయాలని అహంకరించి గాయత్రి మంత్రం జపాన్ని మానేస్తాడు. దానికి కోపించిన ఆదిశక్తి భ్రమర (తుమ్మెద) రూపం ధరించి అసంసాఖ్యకంగా భ్రమరాలని సృష్టిస్తుంది. ఆ భ్రమరాలు అరుణాసురుడిని అతని సైన్యాన్ని సంహరిస్తాయి.



# శ్రీశైలం.. గడ్డపై తెలుగుదేశం జెండా విజయకేతనం

**: చరిత్రను తిరగ రాసిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**
**: ఊహించని విధంగా బుడ్డా గెలుపుకు శ్రీకరం**
**: టిడిపి వైసీపీ అభ్యర్థుల మధ్యలో హెూరాహెూరీగా కొనసాగిన ఓట్ల లెక్కింపు**
**: 20 సంవత్సరాల తర్వాత శ్రీశైలం నియోజకవర్గం టిడిపి అధికార పగ్గాలు**
**: ప్రజాసేవకు అంకితమైన కుటుంబానికే ఎమ్మెల్యే పీఠం**
**: 6000 మెజార్టీతో గెలుపు విజయం సాధించిన బుడ్డా రాజశేఖర్**
**: బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలుపు మెజార్టీ పై ముందే చెప్పిన వార్త కథనం**



**ఆత్మకూరు జూన్ 4 ప్రభాతవార్త**
రాష్ట్రంలో జరిగిన సామాజిక సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలు నంద్యాల జిల్లాలోని శ్రీశైలం నియోజకవర్గం గడ్డపై 20 సంవత్సరాల తర్వాత టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రాజకీయ చరిత్రను తిరగరాసి నియోజకవర్గంలో మరోసారి ప్రజా అధినేతగా గెలుపొందారని చెప్పవచ్చు మంగళవారం జరిగిన కౌంటింగ్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి పై హెూరాహెూరీగా కౌంటింగ్ కొనసాగాయి ఈ నేపథ్యంలోనే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 6041 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు వైసీపీ బరిలో నిలిచిన అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి ఓటమి పాలు కావడంతో నియోజకవర్గంలో ప్రత్యేక రాజకీయ చర్చ జోరుగా కొనసాగుతుంది ఎవరు ఊహించని విధంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక అభినందనలతో సంబరాలు జరుపుకుంటున్నారు

**టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గెలుపు మెజార్టీలపై ముందే చెప్పిన వార్తా ప్రత్యేక కథనం......**

రోజులు గడిచే కొద్దీ అభ్యర్థుల్లో గెలుపు ఓటముల పై టెన్షన్.. టెన్షన్.. అనే కథనాన్ని మే 18వ తేదీన తెలుగు జాతీయ వార్త దినపత్రిక లో ప్రచురించిన కథనం నిజమైంది మే 13వ తేదీన జరిగిన శ్రీశైలం నియోజకవర్గం ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 6000 ఓట్ల మెజార్టీతో గెలుపొందుతున్నారని వార్త జాతీయ దినపత్రిక ఆత్మకూరు రిపోర్టర్ ప్రత్యేక సర్వేను నిర్వహించడం జరిగింది మంగళవారం నంద్యాల జిల్లాలో జరిగిన శ్రీశైలం ఎన్నికల కౌంటింగ్ లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 6041 మెజార్టీతో గెలుపొందడంతో విజయోత్సవ సంబరాలను కొనసాగిస్తున్నారు వార్త తెలుగు జాతీయ దినపత్రికలో నిజాలను నిర్భయంగా రాస్తూ ఏ పార్టీ నాయకులకు కొమ్ము కాయకుండా వాస్తవాలను ముందు పెట్టడంతో వాటన్నిటిని సరిచూసుకొని నేడు శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం జెండా ఎగరవేసి 20 సంవత్సరాల రాజకీయ చరిత్రను తిరగరాసిన కుటుంబం గుడ్డ కుటుంబమని చెప్పవచ్చు

# కోట్ల సూర్య గెలుపుతో అభిమానులు సంభరాలు

- బీవీ జయనాగేశ్వరరెడ్డి గెలుపుతో అభిమానులు సంభరాలు
- 101 టెంకాయలు కొట్టి, కేక్ కట్ చేసిన కోట్ల అభిమానులు





**గోనెగండ్ల జూన్ 4 ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు,కేంద్రమాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి విజయం సాధించడంతో మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఆయన అభిమానులు ఘనంగా సంభరాలు జరుపుకున్నారు.చింతలాముని నల్లారెడ్డి దేవాలయం నందు స్వామి వారికి 101 టెంకాయలు సమర్పించారు.బాణసంచకాల్చారు.కేక్‌కట్ చేసి సంభరాలు జరుపుకున్నారు.నాయకులు,కార్యకర్తలు కేరింతలతో సంభరాలు అంభరానంటాయి. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ కార్యదర్శి ప్రభాకర్‌నాయుడు,చెన్నల రాయుడు,జిల్లా సాంస్కృతి విభాగం ప్రధాన కార్యదర్శి కౌలుట్లయ్యనాయుడు,యూనుష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ సునామీ వీచిందన్నారు.రాష్ట ప్రజలలో జగన్‌పై ఎంత వ్యతిరేఖత ఉందో ఈ ఎన్నికల ఫలితాలు చూపుతున్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో దగరలమాబు,భాష,కార్యకర్తలు పాల్గొన్నారు.

**-అంభరాన్ని అంటిన బీవీ అభిమానుల సంభరాలు :** బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా గెలుపొందడడంతో మండల కేంద్రమైన గోనెగండ్లలో మంగళవారం సాయంత్రం ఆయన అభిమానులు సంభరాలు జరుపుకున్నారు.ప్రతి వీదిలో బీవీ అభిమానులు కేక్ కట్ చేశారు.అలాగే బాణసంచ కాల్చారు.ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బేతాళ బడేసా,టౌన్ అధ్యక్షుడు రమేష్‌నాయుడు,నూరఅహ్మద్,భారతం రహంతుల్లా,కొత్తింటి ఫకృద్దిన్,మిన్నల్లా,శ్రీధర్‌నాయుడు, రామాంజినేయులు,మదీన,ఉట్ల రంగస్వామి,పాల్గొన్నారు.

## ఎన్డియే కూటమి విజయంతో బ్రహ్మణ సంక్షేమాభివృద్ధికి బాటలు



**కర్నూలు విద్య, జూన్ 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎన్డియే కూటమి విజయంతో బ్రహ్మ ణ సంక్షేమా భివృద్ధికి బాటలు పడతా యని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సంఘం అధ్య క్షులు ఎన్ వెంకటరామరాజు అన్నారు. తెలుగు దేశం పార్టీ మహాకూటమి విజయం పట్ల హార్షం వ్యక్తం చేస్తు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కాబో యే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డుకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వెంక టరామరాజు మాట్లాడుతూ 2014లో నూతన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన సందర్భంగా బ్రహ్మణజాతికి ఎంతో మేలు చేస్తు బ్రహ్మణ కార్పొ రేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు ఏర్పాటు బ్రహ్మణజాతి అభివృద్ధికి బాటలు వేసిన నారా చంద్రబాబు మరలా ఇప్పుడు ముఖ్యమ ంత్రి అవ్వడం మనజాతి గర్వించదగ్గ విషయమ న్నారు. గత ప్రభుత్వం బ్రహ్మణ కారొ ్పరేషన్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. ఇప్పుడు మరలా బ్రహ్మణ కార్పొరేషన్‌కు పూర్వవైభవం తీసుకువచ్చి బ్రహ్మణ జాతిని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## గురువులను వేధిస్తే గుణపాఠం తప్పదు



**నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్తః** రాష్ట్ర అభివృద్ధి కొరకు కొత్త ప్రభుత్వం ఉద్యోగుల భాగస్వామ్యం చేయాలని గురువులను వేధిస్తే గుణపాటం తప్పదని ఎన్నికలు రుజువు చేశాయని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎస్టీయు భవన్‌లో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆజామ్ బేగ్, రాష్ట్ర సహాధ్యక్షుడు సోమేసుల చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ఐదు సంవత ్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను వేదించడమే కాక అపద్దపు హామిలతో అకర్శించి అధికారంలోకి వచ్చిన తరువాత పాఠశాల వీలినం, పదోన్నతులు, హెచ్‌ఆర్‌ఏ తగ్గించడం, సిపిఎస్‌పై రక రకాల మలుపులు తిప్పి మాట తప్పడం, కరువు భత్యాల పాఠశాల గ్రాంట్‌లు, ఏపీజిఎల్ఐ జడ్పీపిఎఫ్‌లో ఉద్యోగులు భావి అవసరాలకు దాచుకున్న సొమ్మును పక్కదారి పట్టించడం, సంక్షేమ పథకాల కొరకు వాడుకోవడం, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లో భారీగా కోతలు విధించడం, 12వ పిఆర్సీ పై ఎటువంటి ప్రకటన చేయకుండానే నేరుగా ఎన్నికల వెల్లడం వంటి అనేక వ్యతిరేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేత, ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేసి ఉపాధ్యాయులపై పనిభారం పెంచడం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అనవసరమైన యాప్‌ను తగ్గించకపోవడం, సిపిఎస్‌పై ఉద్యమాలకు అనుమతించకుండా అణిచివేయడం తప్పుడు కేసులు పెట్టి వేధించడం పట్ల ఉద్యోగులు విసిగి తాము కసితో ఓట్లువేయడమే కాకుండా పరిసర ప్రాంతాల వారిని కూడ చైతన్యం చేసి ఈ ప్రభత్వానికి గుణపాఠం చెప్పడంలో సఫలికృతులయ్యారని చెప్పడం సంతోషిస్తున్నామన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లను వేధిస్తే గుణపాఠం తప్పదని గ్రహించాలి. అదేవిధంగా త్వరలో ఏర్పాటు కానున్న కొత్త ప్రభుత్వానికి ఎస్టీయు నంద్యాల జిల్లాశాఖ పక్షాన అభినందనలు తెలియజేస్తు రాష్ట్ర అభివృద్ధికి ఈ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఉద్యోగులందరు తోడ్పాటు అందిస్తారని తెలియజేయడమైంది. ఈకార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకులు లగిశెట్టి సుబ్బయ్య, తిరుపతయ్య, జిల్లా కార్యదర్శి పుల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పత్తికొండ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ శ్యాంబాబు గెలుపు



**తుగ్గలి,జూన్ 4,ప్రభాతవార్త :** ఏపి సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ గడ్డపై టిడిపి కూటమి అభ్యర్థి కెఈ శ్యాంబాబు, పార్లమెంట్ అభ్యర్థి బస్తిపాడు నాగరాజులు విజయం సాధించారు. దీంతో మండలంలోని టిడిపి పార్టీ శ్రేణులు,కార్యకర్తలు ఆనందోత్సవాలతో టిడిపి విజయ నినాదాలతో పలుచోట్ల బాణసంచా కాలుస్తూ విజయోత్సవ సంబరాన్ని జరుపుకున్నారు. అలాగే పత్తికొండ గడ్డపై టిడిపి పార్టీ ఘనవిజయం సాధించడంతో పత్తికొండ టిడిపి ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుతో కలిసి ఆ పార్టీ మండల కార్యదర్శి తిరుపాల్‌నాయుడు,రాంపల్లి శ్రీనివాసులు,బొందిమడుగుల ప్రతాప్ యాదవ్,గిరిగెట్ల సత్యప్రకాష్‌లతో పాటు మరింత మంది నాయకులు విజయోత్సవ సంబరాన్ని జరుపుకున్నారు. ఏపి రాష్ట్రంలో అరాచక,రాక్షస పాలన అంతమై ప్రగతి పాలనకు ప్రజలు పట్టం కట్టారని,వైసిపి ప్రభుత్వంలో అవినీతి,అక్రమాలు,అరాచకాలు దుర్మార్గులతో ఐదేళ్ల రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని దీంతో ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు ఇంటికి పంపించారని అన్నారు. పత్తికొండ ప్రజలు కొత్త నాయకత్వానికి స్వాగతం పలికి కొత్త శోభను తెచ్చిందన్నారు.

## వెల్దుర్తిలో కూటమీ పార్టీ శ్రేణుల సంబరాలు



**వెల్దుర్తి,జూన్4,ప్రభాతవార్త :** శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేప ధ్యంలో పత్తికొండ నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి శ్రీదేవిపై 15 వేల పైచిలుకు ఓట్లతో పతి ్తకొండ తెదేపా ఎమ్మెల్యేగా కెఇ శ్యాంబాబు గెలుపొందడంతో వెల్దుర్తి మండలంలో పార్టీ శ్రేణులు మంగళవారం సంబరాలు చేసుకు న్నారు. మండలంలోని ఎస్.బోయినపల్లిలో తెదేపా కార్యకర్తలు గ్రామపెద్దలు కాంతారెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు.గుంటుపల్లిలో రైతుసంఘం నాయకులు ఈదుల వెంకటరాముడు శ్యాంబాబు గెలుపుపై కార్యకర్తలకు మిఠాయిలు పంచి పెట్టారు. వెల్దుర్తి పట్టణంలోని ఎస్సీ కాలనీలో కూటమీ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.ఎమ్మార్పీఎస్ నా యకులు నాయకంటి గిడ్డయ్య,తెదేపా యూత్,జనసేన కార్యకర్తలతో కలిసి కెఇ శ్యాంబాబు, యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ పేరుతో తయారు చేసిన కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు.అందరికి మిఠాయిలు పంచిపెట్టారు.అదేవిధంగా మండలంలోని పలుగ్రామాల్లో తెదేపా,జనసేన,బిజెపి,ఎమ్మార్పీఎస్ నాయ కులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.పత్తికొండ తెదేపా ఎమ్మెల్యేగా గెలుపొందిన కెఇ శ్యాంబాబుకు నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మాధవరావు దేశాయ్ స్వగృహం నందు సంబరాలు



**నందవరం, జూన్ 4, ప్రభాతవార్తః** రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, ఎమ్మిగనూరు నందు బివి జయ నాగేశ్వర్‌రెడ్డి గెలుపొందిన సందర ్భంగా మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాధవరావు దేశాయ్ స్వగృహం నందు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని కేక్ కత్తిరించి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి సరైన బుద్ధి చెప్పారన్నారు. జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాల కన్నా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు మెచ్చి ప్రజ లు అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీని గెలిపించారన్నారు. ప్రజాస్వామ్యంలో ఈ సైకో పాలనను సాగనంపిన ప్రతిఒక్క ఓటరుకు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలకు ప్రతే ్యక కృతజ్ఞతలు తెలిపారు.

## భూమా అఖిలప్రియ గెలుపుతో అంబరాన్నంటిన సంబరాలు



**చాగలమర్రి ,జూన్ 4, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ అసెంబ్లీ కూటమి అభ ్యర్థి భూమా అఖిలప్రియ విజయం సాధించడంతో చాగలమర్రి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. మంగళవారం ఉదయం నుంచి ఉత్కంఠగా జరిగిన ఎన్నికల కౌంటింగ్ సాయంత్రం విజయం వెలువడడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బాణసంచాల పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. చాగలమర్రి పట్టణంలో నలుమూలల నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్‌బాషా ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ నాయకులు పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కూటమి పాలనలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యేనా ? - ఎమ్మెల్సీ లక్ష్మణరావు



**నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నిక ల్లో ఘనవిజయాన్ని సాధించిన టిడిపి పార్టీ రాబోయే కాలంలో ఉపా ధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఘనవిజయం సాధించిన కూటమికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాకుళం నుండి అనంతపురం వరకు ప్రజలు ఒకేవిధమైన తీర్పు ఇచ్చారని ఈ తీర్పుకు ఐదు ప్రధాన కారణాలున్నాయని పేర్కొన్నారు. అందులో అభివృద్ధి పందా లోపిం చడం, రాజధాని అంశాన్ని మూడు రాజధానుల పేరుతో రచ్చచే యడం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను దూరం చేసుకోవడం పగ సాధింపు దోరణిగా వ్యవహారించడం ప్రజాస్వామ్యయుత దోరణి లేకుండా అహంబావ పూరిత దోరణితో ఉండడం, ఇదే దోరణితో మంత్రులు, శాసన సభ్యులు అనుసరించడంతో పాటు ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ సార్వభౌములు అనే విషయం మరిచిపోవడంతో ఈ సమస్య వచ్చిందన్నారు. కొత్త ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. జిఓ నం.117 రద్దుచేయాలని, 1 నుంచి 5 తరగతులు ఒకేచోట నిర్వహిం చాలని, 6 నుంచి 10 తరగతులు ఉన్నత పాఠశాలలో నిర్వహించాలని ఇంగ్లీషు మీడియం బోధనతో పాటు తెలుగుమీడియం బోధన కొనసాగించాలని, వేర్వేరు వీడియంలను కొనసాగించి ఉపాధ్యాయ నిష్పత్తి చూసి వారికి ప్రమోషన్లు కల్పించాలని ఐబి సిలబస్ రద్దుచేయాలని, సిబిఎస్ఈ సిలబస్ ఉన ్న పాఠశాలల్లో తల్లిదండ్రుల కోరిక మేరకు స్టేట్ సిలబస్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఉపాధ్యాయులకు ఈప్రభుత్వం స్నేహాపూర్వక ప్రభుత్వంగా కొనసాగాలని ఆయన కోరారు.

## అంబరాన్ని అంటిన తెలుగు తమ్ముళ్లు సంబరాలు



**మద్దికెర,జూన్ 4,ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అంగ రంగ వైభవంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పారా రాఘవేంద్ర మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు అరాచక పాలనకు ఓటర్లు బుద్ధిచెప్పడం ఎంతో సంతోషకరంగా ఉందని,బటన్ నొక్కి నొక్కి బోర్లపడ్డాడు జగన్,వాలంటీర్లు,సచివాలయ ఉద్యోగస్తులు ఎవ్వరు కూడా జగన్‌ను నమ్మలేదన్నారు. త్వరలో జగన్ జైలుకుపోవడం తథ్యమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గద్దల నాగరాజు,సంజీవ య్య,నాగేష్,సుంకన్న,కేక గోపాల్,బిఎస్ పేట చంద్రశేఖర్,రాజశేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి నాయకుల సంభరాలు



**నదికొట్కూరు,జూన్ 4,ప్రభాతవార్త:** పార్లమెంట్ మరియు అసెంబ్లీ ఎన్నికల్లో బారతీయ జనతా పార్టీ(ఎన్డీయే కూటమి) తిరుగులేని మెజార్టీ సాధించిందని బిజెపి నాయకులు నందికొట్కూరులోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం నియోజకవర్గం కో-ఆర్డీనేటర్ చల్లా ధామోదర్‌రెడ్డి ఆధ్వర ంలో ఈ కార ్యక్రమంలో ఆయన మాట్లాడుతు పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు దేశాభివద్ది బిజేపితోనే సాధ్యమని ప్రజలు మూడవ సారి నరేంద్ర మోడీకి పట్టకట్టారని ఆయన తెలిపారు, అనంతరం స్వీట్లను పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రుడు, కృష్ణయాదవ్, శ్రీకాంత్, వెంకటేష్, రాజేశ్వర్‌రెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు అశ్వీనికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌లలో టిడిపికే అధికం

-ఉద్యోగులు, ఉపాధ్యాయుల వ్యతిరేక ఓటు ఫలితం

-ఓ ఐఎఎస్ అధికారి తీరుపై వ్యతిరేకతతో టిడిపికి ఓటు




**నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్తః** రాష్ట్రంలో అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లలో టిడిపి పార్టీ అధిక ఓట్లు సాధించడం విశేషం. ఉద్యోగ, ఉపాధ్యాయులు, ఈ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఫలితమే ఈఓటమికి కారణాలుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు రావాల్సిన కనీస బకాయిలు పెండింగ్‌లో ఉండడం వారిని మానసిక వేధనకు గురిచేయడం విశేషం. ఒక ఐఎఎస్ అధికారి పాఠశాలల తనిఖీల పేరుతో వెళ్లడం ఆ అధికారికి జిల్లా విద్యాశాఖాధికారులతో పాటు ఆ అధికారి ఏ జిల్లాకు వచ్చినా జిల్లా, మండల విద్యాశాఖాధికారులతో పాటు హెచ్‌ఎంలను, ప్రధానోపాధ్యాయులను, టీచర్లను విద్యార్థుల ఎదురుగా, తల్లిదండ్రుల ఎదురుగా బూతులు తిట్టడంతో పాటు లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్నారు ఇలా వచ్చి అలా వెళ్తారు అని సూటిపోటీ మాటలు మాట్లాడడం జరిగాయి. కొంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆ అధికారిపై ఫిర్యాదు చేశారు. ఈవిషయాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి కొంతమంది ఎమ్మెల్యేలు, ఎంపీలు ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఆ అధికారితీరు మారలేదని ఆరోపిస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి 2022 ఫిబ్రవరి 3న ఉద్యోగుల గర్జన పేరుతో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆ గర్జనలో పాల్గొడం జరిగింది. ఆ నాటి నుంచి ప్రభుత్వం ఉదో ్యగులు, ఉపాధ్యాయులపై కక్షపూరిత దోరణిగా వ్యవహారించిందని ఉద్యోగ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. పిఆర్సీ పై రివర్స్ పిఆర్సీ ఇవ్వడం, ఏపీజిఎల్ఐ, ఫిఎఫ్ నిధులు పెన్షనర్లకు రావాల్సిన డిఆర్ బకాయిలు, కరువు భత్యం, పెన్షర్ల క్వాంటంకు సంబంధించి అన్యాయం జరగడం వంటి విషయాలపై ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను పెంచుకున్నారు. ఈవిషయాన్ని ముఖ్యమంత్రి గుర్తించినప్పటికి కొంత మంది అధికారుల ఆయనను తప్పుదోవ పట్టించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిన్నటి ఎన్నికల్లో ఉపాధ్యాయులు ఆ అధికారి పేరును బహిరంగంగా హెచ్చరిస్తు ఓటు వేయడం గమనార్హం.ఆ నాటి ఉద్యమం నేడు ఫలితం సాధించిందని ఉద్యోగ సంఘాలు హార్షం వ్యక్తం చేయడం విశేషం.

## పెద్దకడుబూరు మండలంలో టిడిపికి మెజార్టీ

– గత ఎన్నికల్లో వైసిపికి వచ్చిన 10వేల మెజార్టీ గల్లంతు :- పుంజుకున్న టిడిపి

**పెద్దకడుబూరు,జూన్ 4,ప్రభాతవార్త :** మంగళవారం విడుదలైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పెద్దకడుబూరు మండలంలో టిడిపి పార్టీకి 151ఓట్ల మెజార్టీ వచ్చింది. గత 2019అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దకడుబూరు మండలం వైసిపి పార్టీకి దాదాపు 10వేల మెజార్టీ రాగా ఈసారి ఆ మెజార్టీ గల్లంతైంది. మండలంలో ఎట్టకేలకు టిడిపి పార్టీ పుంజుకుంది. మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపికి 196ఓట్ల మెజార్టీ రాగా,చిన్నకడుబూరులో టిడిపికి 340,రంగాపురంలో టిడిపికి 25,తారాపురంలో టిడిపికి 33,కంబలదిన్నెలో వైసిపికి 244,జాలవాడిలో వైసిపికి 301,కంబదహాల్‌లో వైసిపికి 169,హెచ్ మురవనిలో టిడిపికి 208,దొడ్డిమేకలలో వైసిపికి 81,గంగులపాడులో టిడిపికి 70,రాగిమాన్‌దొడ్డిలో వైసిపికి 75,హనుమాపురంలో టిడిపికి 342,కల్లుకుంటలో వైసిపికి 27,మేకడోనలో వైసిపికి 155,నౌలేకల్‌లో టిడిపికి 8,ముచ్చగిరిలో టిడిపికి 119,చిన్నతుంబళంలో వైసిపికి 55,నాగలాపురంలో టిడిపికి 55,బసలదొడ్డిలో టిడిపికి 121,పులికనుమలో వైసిపికి 30,గవిగట్టులో వైసిపికి 250,బాపులదొడ్డిలో టిడిపికి 54,పీకలబెట్టిలో వైసిపికి 33ఓట్లు చొప్పున మెజార్టీ వచ్చింది. దీంతో మండలంలో అన్ని గ్రామాల్లో వైసిపి,టిడిపి హోరాహోరీగా తలపడినట్లు తెలుస్తుంది. పెద్దకడుబూరు మండలంలో వైసిపికి కనీసం 5వేల మెజార్టీ తప్పకుండ వస్తుందని భావించిన వైసిపి నాయకులకు నిరాశే మిగిలింది. టిడిపికి భారీగా మెజార్టీ రాకపోయినా కనీసం గతంలో వైసిపికి వచ్చిన 10వేల మెజార్టీని క్రాస్ చేసి 151ఓట్ల మెజార్టీ వచ్చినందుకు టిడిపి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం సృష్టించిన మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం వైసిపి అభ్యర్థి బాలనాగిరెడ్డి 12వేలకుపైగా మెజార్టీతో విజయం సాధించడంతో వైసిపి,టిడిపి పార్టీలకు మిశ్రమ ఫలితాలు వచ్చాయని గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.

## ప్రభుత్వ మార్పును స్వాగతిస్తున్నాం : ఎస్టీయు




**కర్నూలు విద్య, జూన్ 4, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ మార్పును స్వాగతిస్తున్నామని భారీ మెజార్టీతో ఏర్పడబోయే టిడిపి కూటమి నూతన ప్రభుత్వానికి ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం స్థా ్ధనిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్‌లో జరిగిన ముఖ్య సమావేశంలో ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా సంపాదన సృష్టించుకొని సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి పాలన సాగించాలన్నారు. అయితే గత ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి ఎటువంటి సంపాదన సృష్టించక సంక్షేమం అనే ఒంటి కన్నుతోనే పాలన సాగించడం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్లకు ఇచ్ ్చన హామిలను నేరవేర్చలేక పోవడం అవమానపరచడం కేసులు పెట్టడం, ఇసుక మాఫియ, మద్యం మాఫియ, ప్రకృతి వనరులు ధ్వంసం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేయడం మంత్రుల, నాయకుల, కార్యకర్తల, ప్రవర్తనా దౌర్జన్యాలు కక్షసాధింపు చర్యలు, ఉద్యోగుల అణిచివేత దోరణిలు మూడు రాజధానులు విఫలం అన్ని ప్రభుత్వ ఓటమికి కారణమయ్యాయని తెలిపారు. రాబోయే ప్రభుత్వాన్ని సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రాథమిక విద్యను నిర్వీర్యం చేసిన జిఓ నం.117ను రద్దుచేయాలని పిఆర్సీ, డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని మెరుగైన 12వ పిఆర్సీని ప్రకటించాలని ఏకీకృతరూల్స్‌ను సాధించాలని పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి సాగునీటి రంగం అభివృద్ధిపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టికే జనార్ధన్ శేఖర్, ముద్దాసిర్, గోవింద్, వెంకటరాముడు, గోవింద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపుతో టిడిపి సంబరాలు



**బండిఆత్మకూరు, జూన్ 4, ప్రభాతవార్తః** సార్వత్రిక ఎన్నికల్లో మంగళవారం నిర్వహించిన కౌంటింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా భారీగా కూటమి విజయం సాధించడంతో మండలంలోని బండిఆత్మకూరు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామ టపాకాయలు కాలుస్తు సంబరాలు జరుపుకున్నారు. మండ లంలోని సంతజూటూరు గ్రామంలో వందలాది మంది కార్యకర్తలతో టపాకాయలు కాలుస్తు శ్రీశైలం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు ఉత్సాహంగా స్వీట్లు, పంచుకుంటూ టపాకాసులు కాలుస్తు తమపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్య క్రమంలో లాయర్ కృష్ణారెడ్డి, యలగల రామచంద్రుడు, యలగల తిరుపాలు, పక్కీర్‌రెడ్డి, మహేశ్వ ర్‌రెడ్డి, సర్పంచ్ యలగల రామచంద్రుడు, ముమ్మడి నాగేంద్రారెడ్డి, నాగిరెడ్డి చాంద్‌బాష, పిక్కిలి మధు, మురళీ, నామ మధు, బాలు, మాజీ సర్పంచ్ సత్యరాజు, జగన్, జీవన్, ఎ వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డి, ముమ్మడి రఘు, వడ్డే రామసుబ్బరామయ్య, గోళ్ళ శ్రీనివాసులు, తుమ్మల వేణు, శ్రీను, మీనిగే పెద్దన్న, భూపాని లక్ష్మన్న, యలగల మోహన్, దాసరి నాగేంద్ర, బొమ్మిరెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అనుబంధం ముందు తలొగ్గిన అభివృద్ధి



- మంత్రి మండలంలోనే టీడీపీకి అత్యధిక మెజార్టీ
- 6400 మెజార్టీతో విజయ ఢంకా మోగించిన కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి
- అందరి అంచనాలను తలకిందులు చేసిన ఓటర్లు
- బేతంచెర్లలో కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి ఘనస్వాగతం

**బేతంచెర్ల ,జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకత సంతరించుకున్న డోన్ నియోజకవర్గంలో అనుబంధం ముందు అభివృద్ధి తలొంచింది. అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఓటర్లు తీర్పు నివ్వడంతో కూటమి అభివృద్ధి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి 6400 కోట్లతో విజయఢంకా మోగించారు. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన డోన్ నియోజకవర్గ అభివృద్ధి కోట్ల కుటుంబానికి ఎనో న్న ఏళ్లుగా ఉన్న అనుంబంధం ముందు తలొగ్గినట్లయింది. స్వయనా రాష్ట్ర ఆర్థిక ంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సొంత మండలమైనా బేతంచెర్లలో ఏకంగా 3000పైగాఓట్లు మెజార్టీ రావడంతో వైసీపీ శ్రేణులు నివ్వెరపోయాయి. రాష్ట్రంలో ఏ నియోజకవర్గాన్ని కోల్పోయిన వైసీపీకి పదిలమైన నియోజకవర్గంగా డోన్ నియోజకవర్గం ఉన్నప్పటికి మూడు నెలల్లోనే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అంచనాలను తిరగరాస్తూ విజయం సాధించడం జరిగింది. కోట్ల కుటుంబ సభ్యులతోపాటు టీడీపీ శ్రేణులు, జనసైనికులు చేసిన కృషి అని పలువురు విశ్లేషించారు. అలాగే కోట్ల కుటుంబానికి డోన్ నియోజకవర్గ ప్రజలతో ఎంతో కాలంగా ఉన్న అనుబంధం ముందు బుగ్గన దాదాపు రూ.2500కోట్లతో చేసిన అభివృద్ధి పనులు చిన్నబోయాయి. కేవలం నియోజకవర్గ అభివృద్ధి తప్ప వ్యక్తిగత అభివృద్ధికి అందుబాటులో లేకపోవడమే కారణమని పలువురు విశ్లేషిస్తున్నారు. విజయం సాధించి డోన్‌కు వెలుతున్న కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డికి టీడీపీ శ్రేణులు, అభిమానులు, జన సైనికులు, మండల ప్రజలు ఘనస్వాగతం పలకడం జరిగింది. కాబోయే డిప్యూటీ సీఎం, మంత్రి అంటూ ఉత్సాహంతో కేరింతలు కొడుతూ బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఏది ఏమైనా విజయఢంకా మోగించామని కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయానికి కారకులైన పార్టీ శ్రేణులకు, ఓటర్లకు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. విజయోత్సవాల్లో కోట్ల రాఘవేంద్రారెడ్డి, కోట్ల గిరిధర్‌రెడ్డి, లక్కసారం లక్ష్మిరెడ్డి, ఎరుకలి చెరువు శివ,



టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, బుగ్గన ప్రభాకర్‌రెడ్డి, ఉన్నం చంద్రశేఖర్, ఉన్నం సుధాకర్, పోలూరు రాఘవరెడ్డి, భీమేశ్వరరెడ్డి, నారాయణస్వామి, షేక్షావలి చౌదరి, కౌన్సిలర్లు మోహన్ గౌడ్, ఆవుల రామకృష్ణ, జనసైనికులు చల్లా మద్దిలేటిస్వామి, మధు, మనోజ్, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, శీలం భాస్కర్, హరినాథ్ చౌదరి, రాజశేఖర్, సుమంత్, మేకల నాగరాజు, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, కోట్ల అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డి ఘన విజయం

- 25,566 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభి మోగించిన బీసీ
- బీసీ గెలుపుతో టీడీపీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్న టీడీపీ శ్రేణులు





**బనగానపల్లెరూరల్ ,జూన్ 4, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి ఘన విజయం సాధించారు. మంగళవారం వెలువడిన 2024 సార ్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రత్యర్థి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి పై 25,566 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. దీంతో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు బనగానపల్లెలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుని కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కాగా 2009 ఎన్నికల్లో పీఆర్పీ పార్టీ తరుపున కాటసాని రామిరెడ్డి, కాంగ్రెస్ తరుపున చల్లా రామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ తరుపున ఎర్రబోతుల వెంకటరెడ్డిలు బరిలో నిలవగా ఆ ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అదే విధంగా 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున బీసీ జనార్దన్‌రెడ్డి, వైసీపీ తరుపున కాటసాని రామిరెడ్డిలు పోటీపడగా ఆ ఎన్నికల్లో బీసీ జనార్దన్‌రెడ్డి 17,341 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. అలాగే 2019 ఎన్నికల్లో తిరిగి వైసీపీ తరుపున కాటసాని రామిరెడ్డి, టీడీపీ తరుపున బీసీ బీసీ జనార్దన్‌రెడ్డిలు తలపడగా ఆ ఎన్నికల్లో కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్లతో విజయం సాధించారు. అయితే బనగానపల్లె నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడినప్పటి నుంచి జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన ప్రధాన పార్టీ అభ్యర్థులు 20వేల లోపు మెజార్టీతోనే విజయం సాధించారు. కాని 2024 ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డికి 25,566 ఓట్లు అధికంగా రావడంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం 4 గంటలకు బీసీ జనార్దన్‌రెడ్డికి మెజార్టీ పెరుగుతుండడంతో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకోవడంతో బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, ఆయన సోదరుడు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే బీసీ జనార్దన్‌రెడ్డికి ఓటువేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, కూటమి శ్రేణులకు, బీసీ అభిమానులకు బీసీ ఇందిరారెడ్డి, బీసీ రాజారెడ్డిలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కుటుంబాన్ని ఆదరించి మా పై నమ్మకంతో నియోజకవర్గంలోని ప్రతిఒక్కరు ఓటువేసి బీసీ జనార్దన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడం హర్షించదగ్గ విషయమని రాబోవు ఐదు సంవత ్సరాల్లో

నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెటిస్తామని ఆయన తెలియజేశారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గ ప్రజల అభివృద్ధి చెందేందుకు తమ వంతు తోడ్పాటునందించి వారి రుణం తీర్చుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. టీడీపీ సంబరాల్లో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, కాపులపల్లె సర్పంచ్ తులసిరెడ్డి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు మల్లారెడ్డి, యనకండ్ల ఖాదర్ తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.



## మంత్రాలయంలో తిరుగులేని బాలనాగిరెడ్డి

- నాలుగవసారి ఎంఎల్‌ఏగా విజయం
- ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిపై 12,843 ఓట్లతో గెలుపు
- మొదటి ప్రయత్నంలోనే గట్టిపోటీ ఇచ్చిన రాఘవేంద్రరెడ్డి

**మంత్రాలయం, జూన్ 4,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డికి తిరుగులేకుండా పోయింది.నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు అనగా నాలుగుసార్లు ఎంఎల్‌ఏగా బాలనాగిరెడ్డే విజయం సాధించడం విశేషం.2009,2014,2019 ప్రస్తుతం 2024 ఎన్నికల్లో సైతం ఎంఎల్‌ఏగా విజయం సాధించడం బాలనాగిరెడ్డికే సాధ్యమయ్యింది.రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన సమయంలో వైసిపి అభ్యర్థిగా పోటీచేసిన బాలనాగిరెడ్డి ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డిపై 12,843 ఓట్లతో గెలుపొందారు.బాలనాగిరెడ్డికి మొత్తం 87411 ఓట్లు రాగా ఉమ్మడి అభ్యర్థి



రాఘవేంద్రరెడ్డికి 74529 ఓట్లు పోలయ్యాయి.మొదటి రెండు రౌండ్లు ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి మెజార్టీ రాగా మిగిలిన అన్ని రౌండ్లలో బాలనాగిరెడ్డి అధిక్యం కనపరచారు.అయితే నియోజకవర్గంలో మొదటి సారిగా ఎంఎల్‌ఏ టికెట్ దక్కించుకున్న మాధవరం రాఘవేంద్రరెడ్డి ఈ ఎన్నికల్లో బాలనాగిరెడ్డికి గట్టిపోటీ ఇచ్చారనే చెప్పాలి.పార్టీలోకి చేరిన మూడు నెలల్లోనే పార్టీ టికెట్ తెచ్చుకోవడం నియోజకవర్గంలో ప్రచారం చేయడంఒక ఎత్తయితే ప్రతిగ్రామంలో కార్యకర్తలను పోగుచేసుకొని పార్టీకి ఓట ్లను వేయించడంలో రాఘవేంద్రరెడ్డి సకె ్సస్ సాధి ంచారు.అయితే మంత్రాలయం నియోజకవర్గంలో మరోసారి తనకు తిరుగులేదని బాలనాగిరెడ్డి నిరూపించుకున్నారు.

## రాష్ట్రంలో టిడిపికి ప్రజలు పట్టం కట్టడంపై హర్షం

**ఆస్పరి,జూన్ 4,ప్రభాతవార్త :**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టడం హర్షణీయమని తెదేపా మండల నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బిణిగేరి గ్రామంలో టిడిపి నాయకులు బాణసంచాను పేలుస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఏప్రిల్ 13న రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో జూన్ 4న వెలువడిన ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి ప్రభంజనం సృష్టించిందన్నారు. ఐదేళ్ల కాలంలో వైకాపా పార్టీ అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రమంతా అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాల్లో సిసిరోడ్లు,డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అనంతరం గ్రామాల్లో ఉదయం నుంచే తెదేపా అధిక్యం కనబరచడంతో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు సారాయి నారాయణ,గూని శ్రీనివాసులు,కె లక్ష్మీనారాయణ,కె అంజనయ్య,జి చిదానంద,ఎన్ వీరాంజనేయులు,కె రంగనాథ్,చిగలి రామాంజనేయులు,హెచ్ సోమన్న,బి నాగరాజు,జనసేన అభిమానులు జి సురేష్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అల్లు అర్జున్ మద్దతు ...
### - వైసీపీ అభ్యర్థి ఓటమి...



**నంద్యాల విద్య, జూన్ 4, ప్రభాతవార్త:** ఈఎన్నికల్లో ప్రతే ్యకత సంతరించుకుంది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఎన్నో చిత్ర విచిత్రాలు చోటుచేసుకున్నాయి. నంద్యాల జిల్లాలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మద్దతు తెలిపిన వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఘోరంగా ఓటమి చవిచూశారు. వైసీపీ అభ్యర్థిపై టిడిపి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ 12,005 ఓట్లతో విజయం సాధించాడు.నంద్యాలలో ఎన్నికలకు ఒక్కరోజు ముందు అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి ప్రచారానికి వచ్చాడు. ఆ సంఘటనపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. ఎస్పీకి, డిఎస్పీకి, సిఐకి నోటీసులు జారీచేసింది. ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసింది. ఇన్ని సంఘటనలు జరిగినప్పటికి వైసీపీ అభ్యర్థి విజయం సాధించకపోవడం విశేషం. నంద్యాలలో వైసీపీ తరుపున బన్నీ ప్రచారం చేయడం, జనసైనికులకు నచ్చలేదు. బన్నీ ప్రచారం చేసినప్పటికి జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉమ్మడి కూటమి అభ్యర్థికి మద్దతు ప్రకటించడం గెలుపొందడం విశేషం.

## మిడుతూరులో టీడీపీ గిత్తా జయసూర్య విజయోత్సవ సంబరాలు



**మిడుతూరు, జూన్ 4, ప్రభాతవార్త :** మిడుతూరు మండలంలో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్ని మిన్నంటాయి. నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గిత్తా జయసూర్య, నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిలు అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. దీంతో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకులు కాతా రామచంద్రా రెడ్డి, బన్నూరు చంద్రారెడ్డి, తువ్వా భగీరథరెడ్డిల అధ్వర్యంలో అభిమానులు సంబరాలు చేసుకుని బానసంచా పేలుస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద కాతా రమేష్‌రెడ్డి, ఎస్సి కాలనీలో కాతా రామచంద్రారెడ్డిలతో కేక్‌ను కట్ చేయించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అందరూ కలిసికట్టుగా ముందుకు నడిచి కృషి చేయడం వల్ల తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతుండడంతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని నాయకులు కొనియాడారు.

## ఆదోని ఎమ్మెల్యేగా పార్థసారథి విజయం..
### - 18,164 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన పార్థసారథి





**ఆదోనిటౌన్, జూన్04, ప్రభాతవార్త;** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గంలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి 18,164 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వైఎస్సార్సీపీ అభ్యర్థి సాయిప్రసాద్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. ఆదోనిలో మొదటి నుంచి ఎమ్మెల్యేగా సాయిప్రసాద్‌రెడ్డి మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొడతారని పలువురు భావించారు. కానీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమిని చవిచూశారు.

**- పోస్టల్ బ్యాలెట్ ఓట్లు** ఆదోని నియోజకవర్గంలో పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు మొత్తం 1454 ఎల్‌కాగా, ఇందులో వైసీపీ అభ్యర్థికి 468 ఓట్లు రాగా, బీజేపీ పార్టీ అభ్యర్థికి 946 ఓట్లు పోలయ్యాయి.